
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతిపక్షం - ప్రజలకోసం
నిజామాబాద్, కామారెడ్డి
శుక్రవారం 3 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :08

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గురువారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,జి ల్లా కాంగ్రెస్ పార్టీ అధినేత మానాల మోహన్ రెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, ముప్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైడి రవి శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సమరానికి సిద్ధం అవుతున్న..
# ఆశావాహులు..?



- వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు..?
- బడ నేతల చుట్టూ చక్కరలు కొడుతున్న నేతలు
- నేనంటే నేను ఆధిపత్య పోరు..?
- పోటా పోటీగా అభ్యర్థుల గుండెల్లో గుబులు
- పార్టీ పెద్దల తో సత్సంబంధాలు..?

*రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)*
ఈనెల లేదా వచ్చేనెల లో ఎట్టి పరిస్థితుల్లో గ్రామ ఎన్నికల సమరానికి సిద్ధం చేస్తున్నాం అని ప్రభుత్వం ఖరారు చేసింది. నెలలో ఎట్టి పరిస్థితుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిపిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశా చేసిన మాట విధితమే. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో ప్రకటించడంతో ఆశావహుల్లో అలజడి మొదలైంది.ఎప్పటి నుంచో ప్రజల్లో ఉంటూ వారికి అవసరమైన సేవలు చేస్తున్న నాయకులు టికెట్ ను ఆశిస్తున్నారు. వారితో

వివరాలు 2లో..

## పబ్లిక్ హెల్త్ మున్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించినఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నూతన సంవత్సరంలో జిల్లాను
## ముందంజలో నిలుపుదాం

- రాజీవ్ గాంధీ హనుమంతు
- జిల్లా పాలనాధికారికి న్యూ ఇయర్ విషెస్ వెల్లువ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 02 : నూతన సంవత్సరంలో నిజామాబా ద్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ

# స్థానిక సమరానికి సిద్ధమవుతున్న..

# ఆశావాహులు..?

**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

ఈనెల లేదా వచ్చేనెల లో ఎట్టి పరిస్థితుల్లో గ్రామ ఎన్నికల సమరానికి సిద్ధం చేస్తున్నాం అని ప్రభుత్వం ఖరారు చేసింది. నెలలో ఎట్టి పరిస్థితుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిపిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశా చేసిన మాట విధితమే. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో ప్రకటించడంతో ఆశావహుల్లో అలజడి మొదలైంది.ఎప్పటి నుంచో ప్రజల్లో ఉంటూ వారికి అవసరమైన సేవలు చేస్తున్న నాయకులు టికెట్ ను ఆశిస్తున్నారు. వారితో పాటు నిత్యం నీడలా నాయకుల వెన్నంటి ఉంటూ నియోజక వర్గాల ఇంచార్జిలు,డీసీసీ ప్రెసిడెంట్లకు సలాం చేసేవారు.వారు సైతం పోటీకి సై అంటున్నారు.? ఒకరు ప్రజల్లో ఉంటూ ప్రజాసేవచేస్తున్న బ్యాచ్ అయితే, మరో బ్యాచ్? నియోజకవర్గాల ఇంచార్జిలను, ఆ పై స్థాయి వారిని నమ్ముకునే పోటీల్లో దిగుతున్నారు అని సమాచారం.కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, రేవంత్ రెడ్డి లాంటి పక్కా మాస్ లీడర్ ఈ సారి సీఎంగా పదవిలో ఉండటంతో సర్పంచ్ ఎన్నికలలో పోటీకి మునుపెన్నడూ లేనంత ఆసక్తిని కలిగించే అవకాశాలు ఆశావాహులను ప్రేరేపిస్తున్నాయి.

**జిల్లాలో 535 గ్రామ పంచాయతీలు..**

కామారెడ్డి జిల్లాలో సుమారు గా 535 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో 526 గ్రామపంచాయతీలు పాతవి కాగా,9 కొత్త గ్రామపంచాయతీలున్నాయి. ఆయా గ్రామ పంచాయతీలకు గతంలో ఉన్న రిజర్వేషన్లలో ఈసారి భారీగా మార్పులు చేర్పులు జరగనున్నాయా అనే సందిగ్ధంలో పోటీ దారులు వేచి చూస్తున్నారు.త్వరలో జరిగే ఎలక్షన్లకు పాత రిజర్వేషన్లు వర్తించవని అధికారులు చెపుతున్న మాట..? రాష్ట్రంలో జరుగుతున్న బీసీ గణన తర్వాత రిజర్వేషన్లలో భారీ మార్పులు జరగనున్నాయ రిజర్వేషన్లలో బీసీలకు గతం కన్నా మెరుగైన రిజర్వేషన్లు దక్కే అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. పురుషుల కన్నా అధిక సంఖ్యలో ఉన్న మహిళలకు ఈసారి అత్యధిక ప్రాధాన్యం దక్కనుంది.

**బీసీలకు సరైన న్యాయం ఈసారైనా దక్కేనా?**




స్థానిక సంస్థల రాజకీయాల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు బీసీలకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందనే ఆవేదన బీసీ వర్గాల్లో వినిపిస్తున్న మాట. బీసీల పై ప్రభుత్వాల వివక్ష వారి రాజకీయ అవకాశాలపై దెబ్బ కొడుతోందనే ఆక్రోషం ఎప్పటి నుంచో ఉంది. గ్రామీణ రాజకీయాల్లో సైతం బీసీ వర్గాలు అన్యాయానికి గురువుతున్నారనే అభిప్రాయాలకు బీసీ గణన తర్వాత ఓ పరిష్కారం దొరుకుతుందనే ఆశతో బీసీ వర్గాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా సైరన్ మోగకపోయినా పంచాయతీ రాజ్ శాఖలో ఎన్నికలకు ముందు జరగాల్సిన ముందస్తు ఏర్పాట్లన్నీ చకచకా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**రాష్ట్ర నేతలతో టచ్ లో ఉంటున్న ఆశావహులు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే టికెట్ కోసం తంటాలు పడే బదులు ఇప్పటి నుంచే పైరవీలు చేసుకోవాలనే ఆరాటం ఆశావహుల్లో హీట్ ఎక్కువైంది. టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను కలుస్తూ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే తమ ఆశను చెవిన వేస్తున్నారని తెలిసింది. మాటివ్వకపోయినా, ఎన్నికల షెడ్యూలైతే రిలీజ్ కానివ్వండని, రిజర్వేషన్ల ఖరారు జరిగాక అప్పుడు చూద్దామని దాటవేస్తున్నారే తప్ప ఇప్పటి వరకు ఎవరికీ పక్కాగా హామీ ఇవ్వడం లేదని సమాచారం.? కామారెడ్డి జిల్లాకు చెందిన ఆశావహులు మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తో టచ్ లో ఉంటున్నారు. ఆయన కూడా ఎవరికీ హామీ ఇవ్వకుండా రిజర్వేషన్ల ఖరారు తర్వాత చూద్దామని టీపీసీసీ ప్రెసిడెంట్ చెప్పినట్లే చెపుతూ గ్రౌండ్ వర్క్ చేసుకోండని సూచిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి అభ్యర్థుల మధ్య పోటీ ఎలా ఉంటుందన్న విషయాన్ని పక్కన పెడితే కాంగ్రెస్ లో టిక్కెట్ కోసం పోటీ మాత్రం భయంకరంగా ఉండే అవకాశాలున్నాయని, అందరినీ ఎలా సర్దుబాటు చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడటం ఖాయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పెద్దలు చెపుతున్నారు.

**యువత పోటీకి సై..!**

చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని కొండంత ఆశలతో వారి ప్రయత్నాన్ని వాళ్ళు చేస్తున్నారు. సీనియర్లను పక్కన పెట్టి కొత్తవారికి లేదా యువతకు అవకాశాలు ఇవ్వండి అని యువత ప్రయత్నిస్తుంది. నేటి డిజిటల్ యుగంలో యువత ఈ స్థానిక ఎలక్షన్లలో సత్తా చాటి అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయని మేధావి వర్గం భావిస్తోంది.

**కుల సంఘాల ఓటు బ్యాంకు**

ప్రతిసారి స్థానిక ఎన్నికలు అనగానే గుర్తొచ్చేది ముందుగా కుల సంఘాల ఓట్లు, దక్కించుకునేందుకు లీడర్లు అన్నివిధాల ప్రయత్నిస్తారు. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో కుల సంఘాల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటుంది. అందుకని కలిసికట్టుగా సభ్యులందరూ ఏకమై ఎవరికి సపోర్ట్ చేయాలో వారే నిర్ణయించుకొని ఓటు బ్యాంకు వినియోగించుకునే అవకాశాలు గ్రామీణ స్థాయిలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఏది ఏమైనా అప్పటికి ఈ తప్ప ఎన్నికలు చాలా వాడివేడిగా హాట్ టాపిక్ గా ఎన్నికలు జరిగే అవకాశాలు ఉంటాయని పోటీ చేసే ప్రత్యర్థులు చర్చించుకుంటున్న విషయాలు. ఇక స్థానిక సమరం ప్రారంభం కానున్నందున వేచి చూడాలని మేధావి వర్గం భావిస్తోంది.

## ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రం అందజేత

**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):**



ఎస్సీ వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ బృందం గురువారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని జనాభ దమాషా ప్రకారం ఎవరి వాటా వారికీ దక్కాలని కోరుతు షమీమ్ అక్తర్ కు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి పేట మండల గౌరవ అధ్యక్షులు, కుంటోల్ల యాదయ్య వినతి పత్రం అందజేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

**ప్రజాజ్యోతి బోధన్ క్రైమ్**



:నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న పలువురు బాధితులకు గురువారం తిరిగి అప్పగించినట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు. దాదాపు 15 మంది తమ సెల్ఫోన్లను పోగొట్టుకున్నట్లుగా ఫిర్యాదు చేశారన్నారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించినట్లు సీఐ పేర్కొన్నారు.

# గిరిజన షెడ్యూళ్ళ రూపకర్త జైపాల్ సింగ్ ముండా..!

## జనవరి 03 జైపాల్ సింగ్ ముండా జయంతి

### గుమ్మడి లక్ష్మీనారాయణ సామాజిక రచయిత

**రామారెడ్డి జనవరి 2 (ప్రజా జ్యోతి)** ఆదివాసీలలో తొలి మేధావిగా పేరు గడించిన జైపాల్ సింగ్ ముండా 1903 , జనవరి 3న జార?ండ్ లోని కుంతిలో జన్మించారు. ఆయన అసలు పేరు ప్రమోద్ పహన్. తరువాత జైపాల్ సింగ్ ముండాగా మారింది. రాంచీలోని సెయింట్ పాల్ ప్రైమరీ స్కూల్, తక్రా సెయింట్ ఫాల్ ఇంగ్లిష్ స్కూల్ లో ప్రాథమికవిద్య పూర్తి చేశారు. ఉన్నతవిద్య కోసం క్రిస్టియన్ మిషనరీ సహాయంతో ఇంగ్లాండ్ వెళ్లారు. ఆక్స్ ఫర్డ్ లోని సెయింట్ జాన్స్ కాలేజీ నుండి మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడయ్యారు. ఇక్కడే ఆయనలోని హాకీ ప్రతిభ వెలుగు చూసింది. 'ఆక్స్ ఫర్డ్ హాకీ బ్లూ' టైటిల్ ను గెలుచుకున్న మొదటి ఆసియా క్రీడాకారుడిగా నిలిచారు. ధ్యాన్ చంద్ అవార్డు కూడా పొందారు. విద్యార్థిదశ నుంచే రాజకీయాలలో చురుకుగా ఉండే అతను కళాశాల సెక్రెటరీగా, ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. అనంతరం ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ 'స్పోర్ట్స్ జర్నల్' లో రెగ్యులర్ కాలమ్ రాయడం ప్రారంభించారు. ఆదివాసీల గురించి పత్రికలకు తరచూ వ్యాసాలు రాసేవారు. 'టైమ్స్'లో కూడా స్పెషల్ కాలమ్ రాశారు. ఇంగ్లాండ్ లో భారతీయ విద్యార్థులు 'హాకీ ఫెడరేషన్' స్థాపించారు. ఆమ్ స్టర్ డ్యామ్ ఒలింపియాడ్ లో పాల్గొనిన ఆయన హాకీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించారు.



**తరువాత ముండా జాతి వివక్ష..!**

కారణంగా కెప్టెన్సీని విడిచి పెట్టి భారతదేశం తరపున హాకీ ఆడాలని కోరుకున్నారు. తన జీవితాన్ని హాకీ ఆటకే అంకితం చేశారు. భారతదేశానికి తిరిగి వచ్చాక రాజకీయాలలో చేరి బికనీర్ రాష్ట్రానికి మంత్రిగానూ పనిచేశారు. 1937లో రాయ్ పూర్ లోని రాజ్ కుమార్ కాలేజీకి వైస్ ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు. తర్వాత రాంచీకి తిరిగి వచ్చారు. ఆదివాసీల హక్కుల గురించి పోరాటం ప్రారంభించారు. 1939 , జనవరి 20న ముండా ఆదివాసీ మహాసభకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆరోజు నుండి అతను గిరిజన ఉద్యమానికి కూడా కెప్టెన్ అయ్యారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో డ్రాఫ్టింగ్ కమిటీలో సభ్యునిగా నియమింపబడిన జైపాల్ 5వ షెడ్యూల్ మరియు 6వ షెడ్యూల్ లో చేర్చాల్సిన అంశాల విషయంతో విలువైన సూచనలు అందించారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ఆదివాసీల సాంస్కృతిక గుర్తింపును చూపించడానికి తపన పడుతూ ఉండేవారు. ప్రతి సమావేశంలో ఆదివాసీ ప్రజలు విల్లంబులు, ఆదివాసీ నృత్యాలను చూపమని సూచించేవారు. తన మొదటి ప్రసంగంలోనే ప్రత్యేక జార?ండ్ రాష్ట్రం ఏర్పడాలని కోరారు. జైపాల్, బిర్సా ముండా సామాజిక ఉద్యమం నుంచి ప్రేరణ పొందారు.

**బిర్సాముండా ప్రేరణతో...!**

'అబువా డిషోమ్ అబువా రాజ్' (మన దేశం , మన పాలన) అనే చరిత్రాత్మక నినాదంతో బిర్సాముండా భారతీయ జమీందారులు, బ్రిటిష్ రాజుకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమానికి నాయకత్వం వహించారు. జైపాల్ సింగ్ ముండా ఆదివాసీ మహాసభ కోసం ఆదివాసీ ప్రజలను సమీకరించడం ప్రారంభించారు. జార?ండ్ రాష్ట్రం కావాలనే భావన బలపడింది. జైపాల్ సింగ్ ముండా ఉద్యమాన్ని ఆదివాసీలు అంగీకరించారు. ' మరాంగ్ గోమ్కే ' (సుప్రీం లీడర్) బిరుదును ఇచ్చారు. మేధావి , విద్యావేత్త , వక్త , క్రీడాకారుడు , రచయిత , సామాజిక నాయకుడు , రాజకీయ నాయకుడుగా... ఇలా ఎన్నో విభాగాలలో గొప్ప నైపుణ్యాలను ముండా కలిగి ఉన్నారు. సాంప్రదాయ, వారసత్వ 'గిరిజన స్వయంపాలన' వ్యవస్థతో జాతిరాజ్య స్థాపన ప్రశ్నను బలంగా లేవనెత్తారు. ఆయన జీవిత ప్రయాణం అన్ని ఆదివాసీ సమాజాలకు స్ఫూర్తినిస్తుంది. ఆయన్ను గిరిజన షెడ్యూళ్ళ రూపకర్త గా పేర్కొనవచ్చు. జైపాల్ సింగ్ ముండా 1970 మార్చి 20న ఢిల్లీలోని స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూశారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి

**భీమ్ గల్ జనవరి 2 ప్రజాజ్యోతి** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జనవరి 8న ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే బిసి విద్యార్థుల సమర శంఖారావం కరపత్రాలు బిసి విద్యార్థి సంఘం నిజామాబాదు జిల్లా జనరల్ సెక్రెటరీ ద్యాగ శేఖర్ పటేల్ గురువారం భీమ్ గల్ జూనియర్ కాలేజ్ లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ద్యాగ శేఖర్ మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారుగా 4.500 కోట్ల ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు,, బీసీ గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు బీసీలకు ప్రవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు .ఈకార్యక్రమంలో ,మనోహర్,, మహేష్,, రుచిత్,, కార్తీక్,, నితిన్,, భార్గవ్,, భరత్,, రిషిత,, వరుణ్ సందేశ్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

### -ప్రిన్సిపాల్ రాంప్రసాద్




**నాగిరెడ్డి పేట్, జనవరి02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోగల ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.6 నుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జనవరి 06 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు.ఏప్రిల్ 03 తేదీ నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చని ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటలకు 6వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు తెలిపారు.

# ఎస్హెచ్జీ బ్యాంక్ లింకేజీ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి

### -డిపిఎం సురేష్ కుమార్



**నాగిరెడ్డి పేట్,జనవరి02(ప్రజాజ్యోతి):**

బ్యాంకు లింకేజీ కింద అర్హులైన స్వయం సహాయక సంఘాలకు నిర్దేశించిన లక్ష్యంలో ప్రగతి సాధించాలని డిపిఎం సురేష్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సిబ్బంది సమావేశంలో డిపిఎం సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష్యం 688 సంఘాలకు 40 కోట్లు లక్ష్యాన్ని అధిగమించేందుకు సంబంధిత సీసీలు ప్రత్యేక కృషి చేయాలని ఇప్పటివరకు 304 సంఘాలకు 21.97 కోట్లు ఇప్పించడం జరిగిందని మిగిలిన లక్ష్యాన్ని జనవరి 31 తేదీల్లోపు పూర్తిచేయాలని ఆదేశించారు.గ్రామాల్లో ఉన్న సంఘాలతో మాట్లాడి ఆదాయ కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రణాళికలు తయారుచేసి డాక్యుమెంట్లు బ్యాంకులో సమర్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏపిఎం జగదీష్, సీసీలు,ఆయా గ్రామ సంఘాల వీవోఏలు,అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

**నిజామాబాద్, జనవరి 02 :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని నిలిపివేయాలి

## -ఎంపీడీవో కు వినతి పత్రం అందచేసిన ఎర్రకుంట తండా గ్రామస్థులు

**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):** బెజగం చెరువు తండా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని గురువారం ఎంపీడీఓ ప్రభాకర్ చారీకి ఎర్రకుంట గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండలంలో ఎర్రకుంట తండా,బెజగంచెరువు తండాలను కలుపుతూ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసారు. కానీ ఆ గ్రామ పంచాయతీ యొక్క నూతన భవన నిర్మాణాన్ని బెజగం చెరువు తండాలో నిర్మిస్తున్నారని గ్రామ పంచాయతీకి మంజూరైన నూతన పంచాయతీ భవన నిర్మాణాన్ని రెండు తండాల ప్రజల సౌకర్యార్థం మేరకు అనుకూలమైన ప్రాంతంలో నిర్మించాలని వారు కోరారు .బెజగం చెరువు తండా పంచాయతీ పరిధిలో ఎర్రకుంట తండా కూడా ఉందని, కానీ అన్ని విధాలుగా బెజగం చెరువు తండా కంటే ఎర్రకుంట తండా మెరుగ్గా ఉందని 400 పైగా జనాభా 206 మంది ఓటర్లు ఉన్నారని కానీ బెజగం చెరువు తండాలో జనాభా పరంగా,ఓటర్ల పరంగా తక్కువగా ఉందని స్పష్టంచేశారు.అలాగే ఎర్రకుంట తండాలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్ వాడి కేంద్రం కూడా ఉందని మా గ్రామానికి కొత్త గ్రామ పంచాయతీ భవనం మంజూరు కావడంతో బెజగం చెరువు తండాలోని కొందరి ప్రజల



ఇష్టానుసారం నిర్మిస్తామనడం సరైన పద్ధతి కాదని అన్నారు.అన్ని రంగాల్లో ఆ తండా కన్నా ఎర్రకుంటా తండా మెరుగ్గా ఉందని కొత్త పంచాయతి భవన నిర్మాణానికి గతంలోనే సర్వే నెంబర్ 222 లో 10 గుంటలు భూమి కూడా కేటాయించామని రెండు తండాల మధ్య అందరికి ఆమోదయోగ్యంగా ఉండే ప్రాంతంలోనే కొత్త పంచాయతీ నిర్మాణం చేపట్టాలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. బెజగం చెరువు తండా వాసులు తమ తాండలోనే నిర్మించాలని మొండికేయడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు.రెండు తండా వాసులకు అనుకూలంగా వుండే చోట ఈ భవన నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని తండా వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రకుంట తండా వాసులు వసురం,గోప్యా, భాస్కర్,జయరాం,బాల్ సింగ్,విఠల్,తార్య,పీర్యా తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి**

**గుమ్మడి లక్ష్మీనారాయణ,**

**ఆదివాసీ రచయితల వేదిక**

**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)** బడుగుల జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే భారత దేశంలోభవిష్యత్తరాలకు అవరోధంగా ఏర్పడబోయే సామాజిక రుగ్మతలను ఆ కాలంలోనే పసిగట్టిన శక్తివంతమైన ' చైతన్య మహిళ ' సావిత్రిబాయి పూలే అని చెప్పడం సమర్థనీయం. ఇల్లాలి చదువు ఇంటికే కాదు దేశానికే వెలుగు అని నినదించిన సావిత్రిబాయి పూలే ఆధునిక భారత దేశానికి విజ్ఞానజ్యోతి. దేశంలో కొన్ని బాలికా పాఠశాలలను స్వచ్ఛందంగా ప్రారంభించిన తొలి పంతులమ్మగా కీర్తించబడింది. 1831, జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయ్ గావ్ లో లక్ష్మీబాయి, ఖాండో జీనవ్ సె పాటిల్ దంపతులకు సావిత్రీబాయి జన్మించింది. ఆ కాలంలో ఆడవాళ్ళకు చదువులు వద్దు అనే మూఢాచారంలో తల్లిదండ్రులు ఆమెకు తొమ్మిదేళ్ళకే పెళ్ళి చేశారు. పితృస్వామ్య పెత్తనాన్ని ఎదిరించాలంటే తను చదువుకోవాలని భర్త మహాత్మా జ్యోతి రావు పూలే సహకారంతో 10 ఏళ్ళ నుంచే పాఠశాలకు వెళ్ళింది.

**సావిత్రి బాయి తొలి గురువు..!**

జ్యోతిరావు పూలే. ఆయన స్కాటిష్ మిషన్ స్కూల్లో ఆంగ్ల విద్యనభ్యసించాడు. రైట్స్ ఆఫ్ మ్యాన్ వంటి పుస్తకాలు చదివిన జ్ఞానంతో నిమ్న కులాలకు, స్త్రీలకు బాసటగా నిలవాలని సంకల్పించాడు. తనే స్వయంగా దగ్గరుండి సావిత్రికి చదువు నేర్పించాడు. 15 ఏళ్ళ వయసులోనే ఆమెకు ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించాడు. ఆంగ్ల విద్యలో సావిత్రి సరికొత్త భావజాలాన్ని అంది పుచ్చుకుంది. సమాజంలో అణగారిన వర్గాలు, దళిత ఆదివాసీలు, స్త్రీలు అణచి వేయబడుతున్న నేపథ్యాన్ని అవగతం చేసుకుంది. బ్రాహ్మణ వాద కులతత్వం పురుషాధిక్యతలపై సమరం సాగించాలని నిశ్చయించింది. ఇత్యాది – సామాజిక రుగ్మతలను రూపుమాపాలంటే అందుకు బాలికలకు విద్యే ఆయుధమని భావించి ఆడపిల్లల కోసం ఈ దేశంలో మొదటి పాఠశాలను 1848 , జనవరి 1 న పూణెలో స్థాపించింది.

**పూణెలోని భిడేవాడ లోని ఒక ఇంటిలో...!**

నడిపిన ఆ పాఠశాలలో మొదట చేరింది 9 మంది విద్యార్థినులే. ఒడిదొడుకులతో నడిచిన ఆ పాఠశాలలో విద్యార్థినిలపై సావిత్రి బోధన దృఢమైన ప్రభావాన్ని చూపింది. ముక్తాబాయి అనే దళిత బాలిక 'ధ్యానోదయ' పత్రికలో బ్రాహ్మణ వాద సంస్కృతి పెత్తనాన్ని నిరసిస్తూ వ్యాసం రాసింది. ఆమె జీవిత కాలంలో సుమారు 52 పాఠశాలలు ప్రారంభించింది. జ్యోతిరావు దంపతులపై అగ్రవర్ణాల వారి ఒత్తిడి పెరగడంతో 1849లో ఇంటి నుండి వెళ్ళిపోయారు. తన భర్తతో కలిసి సాంఘిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ మానవ హక్కుల గురించి, సామాజిక సమస్యలపై స్త్రీలను చైతన్య పరిచేందుకు " మహిళా సేవా మండలి " ని స్థాపించిన సావిత్రీబాయి మహిళా చైతన్య పతాక. వితంతువులు, అనాధల కోసం ' శరణాలయం', కర్షక కార్మికుల కోసం 'రాత్రి బడి' నడిపించింది. మానభంగాలకు గురైన స్త్రీలకు భద్రత కల్పించేందుకు 'బాల్ హత్య ప్రతిబంధక్ గృహ' ను ప్రారంభించింది. జ్యోతిరావు పూలే స్థాపించిన ' సత్యశోధక్ సమాజ్ 'లో ఆమె మహిళా విభాగం బాధ్యతలు తీసుకుంది.

**సావిత్రిబాయి చక్కటి రచయిత్రి కూడా....!**

'కావ్యఫూల్' అనే కవితా సంపుటితోపాటు జ్యోతిరావు పూలే జీవితాన్ని 'పావన్ కాశీ సుభోధ్ రత్నాకర్' అనే పేరుతో కవితల్ని సంకలనం చేసింది. పండుగలు, ఇతర ఉత్సవాలలో అవసరానికి మించి ఖర్చుచేసి, అప్పుల పాలైన వారిని విమర్శిస్తూ 'కర్జ్', కులాంతర వివాహాలను సమర్థిస్తూ మరి కొన్ని వ్యాసాలు రాశారు. ఆమె తొలిసారిగా 1873 లో పురోహితుడు లేని పెళ్ళి జరిపించింది. వితంతులకు శిరోముండనం చేసే దురాచారాన్ని రూపు మాపింది. సావిత్రి బాయి, జ్యోతిరావు దంపతులు పిల్లలు లేరని దిగులు చెందకుండా ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన పిల్లవాడు యశ్వంతరావును దత్తత తీసుకున్నారు. పూణెలో అంటువ్యాధులు సంభవించడంతో ఆమె ప్లేగు వ్యాధి 1897, మార్చి10 న కన్నుమూసింది సావిత్రి బాయి పూలే ఆనాడు చేసిన సామాజిక సేవలు భవిష్యత్తరాలకు ఆదర్శనీయం. సావిత్రి బాయి పూలే స్పూర్తితో మహిళలకు నేడు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను వినియోగించుకోవటం హర్షించదగిన విషయం. మహిళల చదువుల పట్ల అత్యంత శ్రద్ధ చూపిన సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తే సముచితంగా ఉంటుంది.

## భీమ్ ఆర్మీ ఫౌండర్ యూపీ నగిరి ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ ను కలిసిన

**భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు మదాలే అజయ్, నగర అధ్యక్షులు విజయ్ సాలుంకే**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భీమ్ ఆర్మీ ఫౌండర్, ఉత్తరప్రదేశ్ నగిరి ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ ను నిజామాబాద్ జిల్లా భీమ్ ఆర్మీ నాయకులు కలిసారు. ఆయన్ను కలిసిన వారిలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు మదాలే అజయ్, నగర అధ్యక్షులు విజయ్ సాలుంకే, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే మిరాజ్, మనోజ్,వినోద్, సోంకంలే తదితరులు ఉన్నారు.

## కాలంతో కలిసి నడుద్దామ్ జిల్లా జడ్జి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భూతకాలాన్ని ,వర్తమాన కాలంతో సరిచూసుకుని భవిష్యత్ కాలంతో కలిసి నడవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగ న్ మోహన్ గౌడ్,ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ ొన్నాల్,కోశాధికారి దీపక్ లు నూతన సంవత్సరం శుభవేళ పూలమాలలు, మిఠాయిలు తనకు అందజేసిన సందర్భంలో మూడేళ్ళ పదవి కాలంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల సహాయ, సహకారాలు మరువలేనివని తెలిపారు.బార్ అండ్ బెంచ్ మధ్య నెలకొన్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు నూతన సంవత్సరాధితో పయనిద్దామని ఆమె అన్నారు. బార్ అండ్ బెంచ్ నెలకొల్పిన సంప్రదాయాలను కొనసాగిస్తామని బార్ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.

## పబ్లిక్ హెల్త్ మున్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించినఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ అధికారులు మున్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.అమృత్ 2 పథకం కింద నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్ హెూల్స్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలనీ వర్క్స్, వాటర్ ట్యాంక్ ల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.అమ్మ వెంచర్ లో బ్రిడ్జ్ నిర్మాణం అయినప్పటికీ చిన్న చిన్న మైనర్ వర్క్ ఉండటంతో ప్రారంభనికి నోచుకోపోవడం పై అసహనం వ్యక్తం చేసారు త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. ఫండ్ ద్వారా వచ్చిన 60 కోట్లు,డివిజన్ కి కోటి రూపాయలు త్వరతగతిన టెండరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నాణ్యతతో కూడిన సీసీ, డ్రైనేజీ, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు .ప్రజాఅవసరాలకు అనుగుణంగా చేపట్టే పనులు అధికారుల ు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ తిరుపతి రెడ్డి నగేష్, మరియు సిబ్బంది లు పాల్గొన్నారు.

# ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంను తనిఖీ చేయడానికి వచ్చిన మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి పై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాలలో గత ఐదు నెలలుగా మధ్యాహ్న భోజనం నిలిచిపోయి విద్యార్థులు ఇబ్బందులకు గురైనపుడు కనీస పర్యవేక్షణ చేయలేదని ఇప్పుడు మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తే తినడానికి వచ్చారా అని గ్రామస్థులు నిలదీశారు.అలాగే పిల్లలు భోజనం చేసేటపుడు ఓ బాధ్యత గల అధికారి చెప్పులు వేసుకొని తిరగడం ఏంటని ఒక ఉన్నత స్థాయి అధికారి ఇలా చేస్తారా అని ఎద్దేవా చేసారు.ఇక్కడ మధ్యాహ్న భోజనం నిలిచిపోయిన కనీసం పట్టించుకోలేదని గ్రామస్థులం అందరం ఏకాభిప్రాయం చేసి మధ్యాహ్న భోజనం ప్రారంభించామని ఇప్పుడు మీరు రావడం ఏంటని నిలదీశారు.ఐదు నెలలుగా విద్యార్థులు ఇంటి నుండి భోజనం తెచ్చుకొని తింటున్నారని ఇన్ని రోజులు ఏమైపోయావు అంటూ మండల విద్యాధికారిపై గ్రామ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ నిర్వాహకుడు డబ్బులు రాలేదని మధ్యాహ్న భోజనం నిలిపివేయడంతో భరోసా కల్పించి డబ్బులు ఇప్పిస్తానుని చెప్పకుండా నిర్లక్ష్యం వహించి ఒక్కరోజైనా పాఠశాలను సందర్శించిన పాపాన పోలేదని నిలదీశారు. ఏజెన్సీ నిర్వాహకుడు తో మాట్లాడకుండా పట్టించుకోకపోవడంతో తనకు పట్టనట్టు వ్యవహరించిన తీరుపట్ల ఎంఈఓపై గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు,కొంపల్లి లక్ష్మా గౌడ్ ,సొసైటీ వైస్ చైర్మన్ మిద్దె బాబురావు,నాయకులు దేవి సింగ్ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంలోని ఆయా పాఠశాలలో విద్యాధికారి పర్వేక్షణ కరువైందని దాంతో విద్యా వ్యవస్థ గాడిన తప్పుందని వారు తెలిపారు.

## వరి నాటు వేసే సమయంలో నారు కోనలను తుంచి నాటు వేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**



**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):**వరి నాటు వేసే సమయంలో వరి నారు కోనలను తుంచి నాటు వేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలోని రైతుల వరి నారులను మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ గారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ యాసంగిలో వరి పంట మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. కావున నాటు వేసే సమయంలో రైతులు కచ్చితంగా వరి నారు కోనలను తుంచి నాటు వేసుకోవాలని దీని ద్వారా మొగి పురుగు యొక్క రెక్కల పురుగులు పెట్టిన గుడ్లు నాశనం అవ్వడం ద్వారా మొగి పురుగు ఉధృతిని తగ్గించవచ్చని రైతులకు సూచించారు.ో ముఖ్యంగా రైతులు దమ్ము చేసే సమయంలో, పిలకల దశలో మరియు అంకురం వేర్పడే దశలో మూడు దఫాలుగా యూరియా వాడాలని, బస్వరం ఎరువును పూర్తిగా దమ్ములో వెయ్యాలని మరియు పొటాష్ ఎరువు దమ్ములో అదేవిధంగా అంకురం వెర్పడే దశలో చల్లోకోవాలని రైతులకు సూచించారు. దీనివలన పంటకు పోషకాలు సమృద్ధిగా అంది మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు వ్యవసాయ అధికారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం ను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** మహారాష్ట్ర నుంచి నవిపేటకు మద్యం రవాణా అవుతుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని నవీపేట్ మండలం యంచ వద్ద కారులో తరలుతున్న మధ్యాన్ని పట్టుకున్నారు. నవీపేట కి చెందిన నవరూప చారి అనే వ్యక్తి స్విఫ్ట్ డిజైర్ కార్ లో మహారాష్ట్రలోని ధర్మాబాద్ నుంచి సిడాన్ ప్రీమియం వైన్ 15 బాటిల్లు, రాయల్ చాలెంజ్ రెండు లీటర్ల బాటిల్ రెండు, నాలుగు దేశిదారు బాటిల్ ను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ పంపుతామని మధ్యన్ని సీజ్ చేసినట్టు ఎక్సైజ్




## మెపా జిల్లా జాయింట్ సెక్రటరీ గా పిట్ల బాపురావ్ - నియామక పత్రం అందజేసిన రాష్ట్ర కమిటీ.



**భీమ్ గల్ జనవరి 2**
ప్రజాజ్యోతిభీమ్ గల్ పట్టణానికి చెందిన పిట్ల బాపురావ్ ను నిజామాబాద్ జిల్లా మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) జాయింట్ సెక్రటరీ గా నియమించినట్లు గురువారం ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదారాబాద్ లో రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశ ంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గం చేతుల మీదుగా నియామక పత్రం అందజే సినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముది రాజ్ మాట్లాడు తూ. .నిజామాబాద్ జిల్లా లో ముదిరాజ్ ల అభివృద్ధి కోసం, రిజ ర్వేషన్ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా జాయింట్ సెక్రటరీ పిట్ల బాపు రావ్ మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్య క్షులు పులి దేవేందర్ ముదిరాజ్ కి,రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బొట్ల పల్లి సంజీవన్ కుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొ న్నం రాజు ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో అన్ని మండల గ్రామస్థాయిలో మెపాను బలవపేతం చేస్తానని అన్నా రు. ఈ కార్యక్రమంలో ని జి ల్లా ఉపాధ్యక్షులు ఈర్ల సాయి బాబు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు దండు చిరం జీవి, సింగారపు రామకృష్ణ, సిద్ధ మధు, విజయ్, దాసరి వీర న్న, చిరుత వెంకటేశ్వర్లు, పొన్నం రాజు, శీలం జ్యోతి లతో పాటు జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

## సమగ్ర నివేదిక సమర్పిస్తామని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 02 : షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి, వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు,



మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగ జంగాలు, బైండ్ల, చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతం అయ్యేలా, సంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమిషన్ కు తమ స్థితిగతులను తెలియజేశారు. సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పగా, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించడం సబబు కాదని మరికొందరు కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించారు. బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. అభిప్రాయాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను కలుపుకుని 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని, అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు. వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి, అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీ.ఎస్.సీ.డీ.ఓ లు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్

## నూతన సంవత్సరంలో జిల్లాను

# ముందంజలో నిలుపుదాం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- జిల్లా పాలనాధికారికి న్యూ ఇయర్ విషెస్ వెల్లువ



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 02 : నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో గురువారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, రెడ్ క్రాస్ సొసైటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బ్రహ్మకుమారీలు తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని



అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**విద్యార్థుల కోసం దుప్పట్లు, నోట్ బుక్కులు అందజేత**

కాగా, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల వారు అందించిన దుప్పట్లు, నోట్ బుక్కులు, ఎగ్జామ్ ప్యాడ్లు ,పెన్నులను స్వీకరించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. పూల బొకేలు, శాలువాలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు, నోట్ బుక్కులు తేవాలని కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు, నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రస్తుత చలికాలం బారి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.

## ముప్కాల్ లో ఎస్సీ కాలనీని సందర్శించిన ఏకసభ్య కమిషన్





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 02 : ఎస్సీ ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం బహిరంగ విచారణకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ గురువారం సాయంత్రం ముప్కాల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీని సందర్శించారు. స్థానికులను కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు, ఇతర రంగాలలో ఎంతమంది ఉపాధి పొందుతున్నారు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, విదేశాలలో ఉన్నత విద్య కోసం ఓవర్సీస్ పథకం ద్వారా ఎవరైనా లబ్ది పొందారా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తున్న కుటుంబాలు ఎన్ని, బీడీ కార్మికులకు పెన్షన్ అందుతోందా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన వివిధ వర్గాల వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను పరిశీలించి, ప్రభుత్వానికి సమర్పించే నివేదికలో అన్ని అంశాలను పొందుపరుస్తామని ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. ఆయన వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీ.ఎస్.సీ.డీ.ఓ నిర్మల తదితరులు ఉన్నారు.

# జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలి

### మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాదిగ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఎస్సీ రిజర్వేషన్లను 59షెడ్యూల్ కులాలను వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ డా.షమీం అక్తర్ కు గురువారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1994 నుంచి మాదిగలు షెడ్యూల్ కులాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, రాజ్యాంగ ఫలాలను ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందించేందుకు పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీలందరినీ ఒకే వర్గంగా భావించడం వల్ల వారికి కేటాయించిన 15శాతం రిజర్వేషన్లలో మాదిగ కులాలలో పాటు మిగతా 57 కులాలకు తమ న్యాయమైన వాటా దక్కకపోవడంతో గత 30ఏళ్లుగా మాదిగలు పోరాటం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద కులం మాదిగ కులమని, మొత్తం షెడ్యూల్ కులాల జనాభాలో 70శాతం ఉన్నప్పటికీ మాదిగలు విద్య, ఉద్యోగ రంగాలలో అత్యంత వెనుకబడ్డారని అన్నారు. 59 షెడ్యూల్ కులాల మధ్య కూడా స్పష్టమైన అసమానతలు విద్య, ఉద్యోగ రంగాలలో నెలకొన్నాయని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను 59 షెడ్యూల్ కులాలలో



ఒక్క మాల కులం మాత్రమే అగ్రశ్రేణి ఉద్యోగాలలోను, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి రకాల ప్రభుత్వ ఉద్యోగాల్లో వినియోగించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు, మాదిగ జేఏసీ జిల్లా ఇన్చార్జి మోతే భూమన్న మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి మల్లాని శివ మాదిగ, ఆర్మూర్ ఇంచార్జ్ దేవయ్య మాదిగ, మహిళా అధ్యక్షురాలు పుష్ప లత తదితరులు పాల్గొన్నారు

# శబరిమల అన్నదానానికి ఇందూర్ అయ్యప్పల సహకారం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో శబరిమలలో నిర్వహించే అన్నదానానికి సంబందించిన సామాగ్రి వాహనం నాందేవాడ ఛత్రపతి హనుమాన్ ఆలయం నుండి శబరికి బయలుదేరుతున్న వాహనాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శబరిమల నిలకల్ ప్రాంతంలో జనవరి 7తేదీ నుండి 14తేదీ వరకు నిర్వహించే మహాఅన్నదాన కార్యక్రమానికి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో 101 క్వింటాల బియ్యం, పప్పుదినుసులు, నూనె,మొత్తం దాదాపు 9 లక్షల విలువైన వంట సామాగ్రి వాహనాన్ని శబరికి పంపడం జరిగిందన్నారు.దేశ వ్యాప్తంగా శబరిమలకు విచేస్తున్న అయ్యప్పస్వాములకు సేవ చేసుకునే అవకాశం దొరకడం ఇందూర్ స్వాములకు దక్కిన గొప్ప అవకాశంగా భావిసున్నామన్నారు, అయ్యప్ప ఆశీర్వాదం దేశ ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, యురారోగ్యాలతో ఉండాలని భారతదేశం ఉన్నత లక్ష్యాలను సాధించి ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేవిదంగా అయ్యప్ప ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి ఆగమయ్య గురుస్వామి, గంగరత్నం గురుస్వామి, రవిస్వామి, పార్శి రాజు స్వామి, శ్రీనివాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.








## సివిల్ సప్లై హమాలీల హామీలను చేయాలి

**రెండో రోజు కొనసాగుతున్న హమాలీల నిరవధిక సమ్మె.**

**భీమ్ గల్ జనవరి 2 ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ సిపిఎంఎల్ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం భీమ్గల్ మండలంలోని బాబానగర్ గోదాం వద్ద రెండో రోజు మోకాలపై నిలబడి సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీలు అనంతరం నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు సిపిఎంఎల్ నాయకులు మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైకమిషనర్ తో చర్చలు. 4 అక్టోబర్ 2024 జరిగిన చర్చలో భాగంగా క్వింటాలకు 26 రూపాయలు ఉన్నటువంటి హమాలీ రేటు 29 రూపాయలకు పెంచుతూ అంగీకరించడం జరిగింది. అలాగే రెండు జతల బట్టలు, కుట్టు కూలీతో సహా ఇస్తావన్నారు. ప్రతి సంవత్సరం దసరా బోనస్ తో పాటు స్వీటు రేట్లు పెంచుతామని పెండింగ్లో ఉన్న 10 నెలల కమిషన్ రేట్ ఇస్తామని. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు. ఆరోగ్య హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పి.రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్, పౌరసరఫరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హమాలి సోదరులతో జరిగిన చర్చలు అంగీకరించడం జరిగింది. ఒ ఈ కార్యక్రమంలో సమ్మె చేస్తున్న హమాలీలు రాజన్న, , పోశెట్టి, శేఖర్, తుక్కారం, అనంత్, ఫయాజ్, రాహుల్, హరీష్, వీరికి మద్దతు తెలిపిన సిపిఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.